# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక


రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 317 | పేజీలు: 4 | వెల: 4/- | మంగళవారం ● 28, మే 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి





## వేములవాడకు పోటెత్తిన భక్తులు

వేములవాడ,మే27(నమస్తే ఉదయం): దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం వేములవాడకు భక్తులు పోటెత్తారు. శ్రీరాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం సోమవారం వేకువజామునుంచే భారీగా తరలివచ్చారు. తెలంగాణలోని జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాది భక్తులు చేరుకున్నారు. రాజన్న దర్శనానికి సుమారు 5 గంటల సమయం పడుతోంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. కోడె మొక్కుల కోసం క్యూలైన్‌లో భారీగా భక్తులు వేచి ఉన్నారు. ఆలయ ఈవో రామకృష్ణ, అధికా రులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సోమవారం కావడంతో రాజన్న ఆలయా నికి భక్తులు పోటెత్తారు.




## తెలంగాణ వైతాళికుడు
## సురవరం ప్రతాపరెడ్డి
## 128వ జయంతోత్సవం

**నేడు షాద్ నగర్ రెడ్డీ సేవా సమితి భవనంలో కార్యక్రమం**

షాద్ నగర్,మే27(నమస్తే ఉదయం):
కవి పండితుడు,తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి 128వ జయంతోత్సవం సందర్భంగా రెడ్డి సేవా సమితి షాద్ నగర్ రెడ్డి భవనములో సమావేశము రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు కే మదన్ మోహన్ రెడ్డి,కార్యదర్శి జి రవీందర్ రెడ్డి,కోశాధికారి నరసింహారెడ్డి తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

మంగళవారం ఉదయం రెడ్డి సేవ సమితి ప్రాంగణంలో కార్యక్రమాలు ఉదయం 10:30 కు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.రెడ్డి బంధువులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయ గలరని వారు ఈ ప్రకటనలో తెలిపారు.



మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రు వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పాల్గొన్న సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, ఎమ్మెల్యే శ్రీహరి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తదితరులు.




## ఎన్నికల కౌటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

- రాష్ట్ర అధికారులకు కేంద్ర ఇసి ఆదేశాలు

హైదరాబాద్,మే27(నమస్తే ఉదయం):
ఓట్ల లెక్కింపునకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 4న ఓట్ల లెకింపు ఏర్పాట్లపై ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ మిగతా.. 2లో

# తీరం దాటిన రెమాల్ తుపాను

- ఈదురుగాలులతో బంగ్లాదేశ్ అతలాకుతలం
- పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో బీభత్సం
- తీరందాటే సమయంలో తుపాను ఈదురుగాలులతో బీభత్సం
- తుఫాను ధాటికి బెంగాల్‌లో ఇద్దరు మృతి
- ఈదురుగాలుల ధాటికి వణికిన బెంగాల్, బంగ్లా తీరాలు
- విరిగిపడ్డ విద్యుత్ స్తంభాలు.. నిలిచిన విద్యుత్ సరఫరా
- భారీ వర్షాలతో నీటమునిగిన అనేక ప్రాంతాలు
- సహాయక చర్యల్లో నిమగ్నమైన విపత్తు నిర్వహణ బృందాలు
- తెలుగు రాష్ట్రాల్లోనూ విపరీతంగా ఈదురుగాల వర్షం
- మొత్తం 15మంది చనిపోయి ఉంటారని అంచనా



కోల్‌కతా,మే27(నమస్తే ఉదయం):
రెమాల్ తుపాను తీరం దాటింది. ఆదివారం అర్ధరాత్రి తర్వాత బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో తీరం దాటినట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. తీరందాటే సమయంలో తుపాను ఈదురుగాలులతో బీభత్సం సృష్టించింది. 135 కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురుగాలుల ధాటికి బెంగాల్, బంగ్లా తీరాలు వణికిపోయాయి. అనేక ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగి పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీ వర్షాలు కురుస్తుండటంతో చాలా ప్రాంతాలు నీటమునిగాయి. తుపాను ప్రభావంతో భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులు ముందుగానే తీరప్రాంతాల మిగతా.. 2లో

## తెలంగాణపై తుఫాన్ ప్రభావం!!

- ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం
- పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

హైదరాబాద్,మే27(నమస్తే ఉదయం):
తుఫాన్ ప్రభావంతో తెలంగాణలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని పలు జిల్లాలకుఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.. ఈరోజు సాయంత్రం హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావారణ శాఖ వెల్లడించింది. రెమాల్ తుఫాన్ ప్రభావంతో మిగతా.. 2లో





## మారనున్న రాష్ట్ర అధికారిక చిహ్నం

- చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చ

హైదరాబాద్,మే27(నమస్తే ఉదయం):
రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను సీఎం రేవంత్ పరిశీలించారు. తుది నమూనాపై సీఎం పలు సూచనలు చేశారు. అధికారంలోకి రాగానే మిగతా.. 2లో

## కుందేళ్ల చప్పుడుకు భయపడేది లేదు

- పౌరసరఫరాలో అవినీతిని ఒప్పుకున్నందుకు థ్యాంక్స్
- 19 ప్రశ్నలలో ఒక్క దానికే సమాధానం చెప్పావు
- సిట్టింగ్ జడ్జితో విచారణ, సీబీఐతో దర్యాప్తు చేయించాలి
- ఉత్తమ్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి ఫైర్



హైదరాబాద్,మే27(నమస్తే ఉదయం):
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలకు స్పందించారు. నేను చేసిన ఆరోపణలపై ఇన్ని రోజులకైనా మంత్రి ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి స్పందించినందుకు ధన్యవాదాలు. నేను పౌరసరఫరా శాఖలో అవినీతిపై 19 ప్రశ్నలతో సీఎంకు లేఖ రాశాను. ఇందులో మిగతా.. 2లో




## వారంలో చెన్నై ఎయిర్‌పోర్టును పేల్చేస్తాం..

- ఈ మెయిల్స్ ద్వారా బెదిరింపులు
- అప్రమత్తమైన విమాన సిబ్బంది

చెన్నై,మే27(నమస్తే ఉదయం):
దేశంలోని చాలా ప్రాంతాలకు ఈ మధ్యకాలంలో బెదిరింపులు తీవ్రమయ్యాయి. ఈ జాబితాలోకి చెన్నై కూడా చేరిపోయింది. వారం రోజుల్లో చెన్నై ఎయిర్‌పోర్టును పేల్చేస్తామంటూ మిగతా.. 2లో



## బెయిల్ వారం రోజులు పొడిగించండి

- సుప్రీంను అభ్యర్థించిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ,మే27(నమస్తే ఉదయం):
లోక్‌సభ ఎన్నికలనేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేజీవ్రాల్ తన మధ్యంతర బెయిల్‌ను 7 రోజులు పొడిగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే అరవింద్ కేజీవ్రాల్ అనారోగ్యంతో బాధపడుతున్నారని అందుకే పొడిగించాలని చెప్పారు. తనను అరెస్ట్ చేసిన తర్వాత బరువు 7 కిలోలు తగ్గానని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం తనకు తీవ్రమైన వ్యాధి లక్షణాలు ఉన్నాయన్నారు. మిగతా.. 2లో



## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్

- మొత్తం 600 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్
- పోలింగ్ కేంద్రాల్లో బారులుతీరిన గ్రాడ్యుయేట్లు
- సూర్యాపేటలో ఓటేసిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

వరంగల్,మే27(నమస్తే ఉదయం):
తెలంగాణలో వరంగల్ - నల్గొండ- ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల పోలింగ్ ముగిసింది. మొత్తం 600 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ జరిగింది. బరిలో 52 మంది అభ్యర్థులు ఉండగా.. మూడు పార్టీల మధ్య ప్రధాన పోటీ జరిగింది. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకూ 49.53 శాతం పోలింగ్ నమోదైంది. మిగతా.. 2లో

## ధూమ్‌ధామ్‌గా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

- ట్యాంక్‌బండ్‌పై వినూత్నరీతిలో కార్నివాల్
- ఫుడ్‌కోర్టులు, లేజర్ షోలు..హస్తకళా ప్రదర్శనలు
- అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,మే(నమస్తే ఉదయం):
తెలంగాణ దశాబ్ది అవతరణోత్సవాలను ధూమ్ ధామ్‌గా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేయబోతున్నారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. జూన్ 2న ఉదయం గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన అమరవీరులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించనున్నారని, అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మిగతా.. 2లో



## కాంగ్రెస్ 40 సీట్లు దాటదు..

- సమాజ్‌వాదీ పార్టీకి నాలుగు కూడా రావు
- కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలపై అమిత్ షా విమర్శలు

బల్లియా,మే27(నమస్తే ఉదయం):
ఉత్తర ప్రదేశ్‌లోని బల్లియాలో జరిగిన సమావేశంలో కేంద్ర హెూం, సహకార మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదు దశల్లో మోడీ 310 సంఖ్యను అధిగమించారని.. ఆరో దశలో 400 దాటిందని తెలిపారు. మరోవైపు.. కాంగ్రెస్, సమాజ్‌వాదీ మిగతా.. 2లో




## అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తాం

- ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అమల్లోకి
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- రాహుల్ గాంధీ బహిరంగ సభలో కూలిన స్టేజీ
- తప్పిన ప్రమాదం.. ఊపిరిపీల్చుకున్న నేతలు

పాట్నా,మే27(నమస్తే ఉదయం):
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ సంద ర్భంగా పాట్నాలోని భక్తియార్‌పూర్‌లో ఏర్పాటు చేసిన మిగతా.. 2లో





## జ్వరంగా ఉంది.. విచారణకు రాలేను!

- రేవ్ పార్టీ కేసులో విచారణకు హేమ డుమ్మా
- సమయం కావాలంటూ పోలీసులకు లేఖ
- వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నట్లు వేడుకోలు
- తిరస్కరించిన పోలీసులు.. మళ్లీ నోటీసుల జారీకి ప్రయత్నం

హైదరాబాద్,మే27(నమస్తే ఉదయం): బెంగుళూరు డ్రగ్స్ కేస్‌లో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. పోలీసుల విచారణకు నటి హేమ డుమ్మా కొట్టారు. విచారణకు హాజరయ్యేందుకు మిగతా.. 2లో

## కాంగ్రెస్ 40 సీట్లు దాటదు..

**మొదటిపేజీ తరువాయి..**


పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇండియా కూటమి దుమ్ము దులిపెట్టుకుపోయిందని దుయ్యబట్టారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ 40 సీట్లు కూడా దాటదు, సమాజ్‌వాదీ పార్టీకి నాలుగు సీట్లు కూడా రావని ఆరోపించారు. అనంతరం.. సేలంపూర్ లోక్‌సభ నియోజకవర్గంలోని బెల్తార రోడ్ హల్దీరాంపూర్‌లో బీజేపీ అభ్యర్థి రవీంద్ర కుష్వాహకు మద్దతుగా జరిగిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ ఎన్నికలు రామభక్తులపై కాల్పులు జరిపిన వారికి, రామమందిరం కట్టిన వారికి మధ్య జరిగే ఎన్నికలని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో అవినీతిలో కూరుకుపోయిన ఎస్పీ, యూపీఏ ప్రభుత్వాలు రూ.12 లక్షల కోట్ల కుంభకోణాలకు పాల్పడ్డాయని తెలిపారు. మరోవైపు 25 ఏళ్లు రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ 25 పైసల అవినీతి ఆరోపణలు లేని ప్రధాని నరేంద్ర మోడీ అని ప్రశంసించారు.ఎస్పీ హయాంలో ఆరు వేల కోట్ల పీఎఫ్ కుంభకోణం, రూ.1500 కోట్ల గోమతి రివర్ ఫ్రంట్ కుంభకోణం, ల్యాప్ టాప్ స్కాం, నోయిడా భూకేటాయింపుల కుంభకోణం, పోలీస్ రిక్రూట్ మెంట్ స్కాం, జల్ నిగమ్ కుంభకోణం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం నుంచి ఆకాశం వరకు మోసాలు మాత్రమే చేసిందని అమిత్ షా విమర్శించారు. ప్రతిపక్షాలు ఈ దురహంకార కూటమిని ఏర్పాటు చేసుకుని ముందుకు వెళుతున్నాయని.. కానీ ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష కూటమికి మెజారిటీ వస్తే తమ ప్రధాని ఎవరు అని ఈ దేశ ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారని విమర్శించారు. భారత కూటమి గెలిస్తే తమకు ప్రధాని అభ్యర్థి లేరని, తానంటే తానని ప్రధాని అవుతారని చెప్పుకుంటున్నారని అమిత్ షా తెలిపారు.

దేశంలోని 60 కోట్ల మంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే పని ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమే చేయగలరు. ప్రతిపక్ష పార్టీల నాయకులు తమ కుటుంబాల కోసమే రాజకీయాలు చేస్తున్నాయని.. అయితే మోడీ 130 కోట్ల భారత దేశప్రజల కోసం అహోరాత్రులు కష్టపడుతున్నారని తెలిపారు. మరోవైపు.. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల వల్ల పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో అణుబాంబు ఉందని కాంగ్రెస్ నేతలు మాట్లాడే స్థాయికి చేరుకున్నారని, అయితే పాకిస్థాన్ అణుబాంబుకు బీజేపీ భయపడదని అమిత్ షా అన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎప్పటికీ భారతదేశంలో భాగమేనని.. అణుబాంబులతో సమస్యలు పరిష్కారం కావని, నాయకుడి దృఢ సంకల్పంతో సమస్య పరిష్కారమవుతుందని ప్రతిపక్షాలు అర్థం చేసుకోవాలన్నారు.

## అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తాం

**మొదటిపేజీ తరువాయి..**

ఇండియా కూటమి ర్యాలీలో ఆయన ప్రసంగిస్తూ బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. జూన్ 4న ఇండియా కూటమి సంకీర్ణ ప్రభుత్వం రాబోతోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అగ్నివీర్ పథకాన్ని



అంతం చేస్తామని పేర్కొన్నారు. నన్ను దేవుడే పంపించాడంటూ ఇటీవల మోడీ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. జూన్ 4 తర్వాత అవినీతి గురించి ఈడీ మోడీని అడిగితే, నాకేమీ తెలియదు.. నన్ను పంపింది దేవుడే అని చెబుతారా అని ప్రశ్నించారు. దేశంలోని యువతకు ఉపాధి కల్పించడంలో మోడీ విఫలమయ్యారని ఆరోపించారు. మోడీ జీ సుదీర్ఘ ప్రసంగాలు చేయడం మానేయండి.. దేశాన్ని విభజించడానికి ప్రయత్నించవద్దని రాహుల్ గాంధీ తెలిపారు. దేశంలోని యువతకు ఎంత ఉపాధి కల్పించారో, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముందుగా బీహార్ యువతకు చెప్పాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 2 కోట్ల ఉద్యోగాల గురించి మాట్లాడిన మీరు ఒక్క యువకుడికి కూడా ఉద్యోగం ఇవ్వలేదని చెప్పారు. మరోవైపు.. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల ఖాతాల్లో ప్రతి నెలా రూ.8,500 జమ చేస్తామని, మహిళలకు ఆర్థిక సాయం అందించడం వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితిలో మార్పులు వస్తాయని రాహుల్ గాంధీ తెలిపారు. మరోవైపు.. ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ కూడా బీజేపీపై విరుచుకుపడ్డారు. కుటుంబ సభ్యులెవరూ మోడీ ప్రసంగాన్ని వినడానికి ఇష్టపడేంతగా ప్రధాని భాష స్థాయి పడిపోయిందని అన్నారు. కాగా.. ప్రస్తుతం దేశంలోని నేతలంతా చివరి దశ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. పాట్నాలోని పాలిగంజ్‌లో భారత కూటమి బహిరంగ సభ జరిగింది. రాహుల్ గాంధీ, తేజస్వి, ఇతర నేతలు కూడా ఈ సమావేశానికి చేరుకున్నారు.

ఆ సమయంలో రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్, ఇతర భారత కూటమి నాయకులు వేదికపైకి చేరుకున్నారు. వేదిక అకస్మాత్తుగా విరిగిపోయింది. అయితే.. అదృష్టవశాత్తు ఎవరూ గాయపడలేదు. స్టేజ్ కూలిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. వేదిక కూలే సమయంలో మిసా భారతి రాహుల్‌గాంధీ చేయి పట్టుకుని నిలబడ్డారు. కొంత సమయం తర్వాత భద్రతా సిబ్బంది రాహుల్ వద్దకు చేరుకోగా.. తాను క్షేమంగా ఉన్నానని చెప్పడం వీడియోలో కనిపించింది. మరికొందరు నేతలు వేదికపై తేజస్వి యాదవ్ ను పట్టుకున్నారు. అంతకుముందు పాట్నాలోని భక్తియార్‌పూర్‌లో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీని టార్గెట్ చేస్తూ పలు ప్రశ్నలు సంధించారు. కాగా.. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దేశంలో ఇప్పటి వరకు 6 దశల పోలింగ్ పూర్తయింది. ఆరో దశ ఓటింగ్ మే 25న ముగిసింది.

ఏడో, చివరి దశ లోక్‌సభ పోలింగ్ జూన్ 1న ఉంది. ఈ దశలో 57 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఏడు రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్ లో కూడా ఇదే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. చివరి దశ ఎన్నికల ప్రచారంలో ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రధాన పార్టీలు ప్రయత్నిస్తున్నాయి.

## కుందేళ్ల చప్పుడుకు భయపడేది లేదు

**మొదటిపేజీ తరువాయి..**

ఒక్క ప్రశ్నకు మాత్రమే ఉత్తమ్ సమాధానం చెప్పారు.. అయినా సంతోషమే. అయితే నాపై వ్యక్తిగత విమర్శలను ఖండిస్తున్నట్లు చెప్పారు. పైరవీ చేసి బీజేఎల్పీ పదవి తెచ్చుకున్నానని చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. పైరవీలు చేయడానికి ఇది కాంగ్రెస్ కాదు...బీజేపీలో అందరి సమన్వయంతో బీజేఎల్పీగా నాకు అవకాశం కల్పించారు. మీరు పీసీసీ ఎలా తెచ్చు కున్నారో నాకు తెలీదా? మీలా దిగజారి ఆరోపణలు చేయలేను. మా అధ్యక్షుడి అనుమతి తోనే నేను సీఎంను కలవడానికి వెళ్లాను. దాన్ని కూడా అనుమానపడేలా మాట్లాడితే అది మీ సీఎంను అవమానించడమే అవుతుంది. ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్ పై మాట్లా డినప్పుడు స్పందించలేదు..యు ట్యాక్స్‌పై మాట్లాడినప్పుడు మాత్రం స్పందించారంటే అవినీతి ఎంత జరిగిందో అర్థం అవుతుంది.

### డి ఫాల్టర్ల పేర్లను బయటపెడతారా?

బకాయిలు ఉన్న రైస్ మిలర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. డి ఫాల్టర్ల పేర్లను బయటపెడతారా? అని ప్రశ్నించారు. తరుగుపై మంత్రి ఏనాడ్కెనా క్షేత్రస్థా యిలో ఎపుడ్కెనా పరిశీలించారా? కుంభకోణాలు కళ్లముందు కనిపిస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఏప్రిల్ 18న జలసౌధలో మిల్లర్లతో జరిగిన చర్చల వివరాలను ఎందుకు బయట పెట్టడం లేదు ? 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 4 కంపెనీలకు అప్పజెప్పారు. మీకు ఎఫ్‌సీఐ ఇచ్చిన గడువు మే 15న ముగిసింది. ఎఫ్‌సీఐ ఇచ్చిన గడువు కంటే కాంట్రాక్టర్లకు మరో నాలుగు నెలలు అదనపు సమయం ఇవ్వడం ఏమిటి? 90 రోజుల్లో ధాన్యం లిఫ్ట్ చేయని కాంట్రాక్టర్ల మీద చర్యలు ఏమైనా తీసుకుంటారా? రైస్ మిల్లర్లకు భయపెట్టి వంద రూపాయల స్టాంప్ పేపర్ మీద సంతకాలు పెట్టించుకుంది వాస్తవం కాదా? మిల్లర్లు సంతకాలు పెట్టిన బాండ్ పేపర్ బయట పెడుతున్నా గడువు ముగిసినా ఒక్క బస్తా ధాన్యం కూడా ఎఫ్‌సీఐకి ఇవ్వలేదు.. దీని వెనకున్న మతలబు ఏమిటి? అని ప్రశ్నించారు.

### కుందేళ్ల చప్పుడుకు భయపడను

నేను రాజకీయంగా మాట్లాడితే మీరు వ్యక్తిగతంగా తీసుకోవాల్సిన అవసరం లేదు. నేను వ్యక్తిగతంగా తీసుకుంటే మీరు చాలా నష్టపోకతప్పదని హెచ్చరించారు. ఇది బాగోదు జాగ్రత్త...వేలెత్తి చూపిస్తే మీ కుందేళ్ల చప్పుడుకు ఇక్కడ ఎవరు భయప దరని హితవుపలికారు. పౌరసరఫరా శాఖలో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ లేదా సీబీఐకి అప్పగించాలని కోరారు. ఆ శాఖలో జరిగిన అవినీతిపై కేంద్రానికి లేఖ రాయనున్నట్లు చప్పారు.

## ధూమ్‌ధామ్‌గా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**మొదటిపేజీ తరువాయి..**

సచివాలయంలో వివిధ శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. డీజీపీ



రవిగుప్తా, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, శైలజా రామయ్యర్, శ్రీనివాస రాజు, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో జూన్ 2న ఉదయం రాష్ట్ర గీతాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించడంతో పాటు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు.

ట్యాంక్ బండ్‌పై సాయంత్రం 7గంటల నుంచి రాత్రి 9గంటల వరకు రాష్ట్రంలోని అన్ని కళారూపాలతో పెద్దఎత్తున కార్నివాల్ నిర్వహించనున్నట్టు సీఎస్ వివరించారు. శిక్షణ పొందుతున్న 5000మంది పోలీస్ అధికారులు బ్యాండ్ ప్రదర్శన ఇవ్వనున్నారని చెప్పారు. ట్యాంక్ బండ్‌పై దాదాపు 80స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళలు, చేనేత, స్వయం సహాయక బృందాలు తయారు చేసిన పలు వస్తువులలతో పాటు నగరంలోని పేరొందిన హోటళ్లచే ఫుడ్‌స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిల్లల కోసం పలు క్రీడలతో కూడిన వినోదశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం ఆకర్షణీయమైన బాణసంచా ప్రదర్శన, లేజర్ షో ఉంటుందన్నారు. ట్యాంక్ బండ్‌పై పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశమున్నందున వారికి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సమీక్షలో సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

మూడు ఉమ్మడి జిల్లాల్లో 34 అసెంబ్లీ స్థానాల పరిధిలో పోలింగ్ జరిగింది. జూన్ 5వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ జరగనుంది. 4 గంటల లోపు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారికి మాత్రమే ఓటు వేసే అవకాశం ఉంది. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను నల్లగొండ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 12 గంటల వరకు వరంగల్ లో 30 శాతం పోలింగ్ నమోదైంది. జనగామ జిల్లాలో 28.38 శాతం, హనుమకొండ జిల్లాలో 32.90 శాతం, వరంగల్ జిల్లాలో 31.05 శాతం, మహబూబాబాద్ జిల్లాలో-28.49 శాతం, భూపాలపల్లి జిల్లాలో 27.69 శాతం పోలింగ్ నమోదు కాగా.. ములుగు జిల్లాలో 31.99 శాతం ఓటింగ్ నమోదైంది. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, భార్యతో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని పోలింగ్ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం భువనగిరి జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ తో కలిసి సందర్శించారు. అటు హనుమకొండలోని పింగిలి జూనియర్ కళాశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ఓటేశారు. ఇటు నకిరేకల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సతీ సమేతంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఓటు హక్కును విని యోగించుకున్నారు. నల్గొండ జిల్లా హాలియాలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్. మరోవైపు.. సూర్యాపేట జిల్లా మఠంపల్లిలో నల్గొండ బీజేపీ ఎంపీ అభ్యర్థి, హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి సైతం ఓటేశారు. హనుమకొండలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఓటు హక్కు వినియోగించు కున్నారు. మూడు జిల్లాల పరిధిలో ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ జరుగుతోంది. మొత్తం 600 పోలింగ్ బూత్ ల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 4లక్షల 63వేల 839 మంది ఓటర్లు ఉండగా.. అత్యధికంగా పురుష ఓటర్లే ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లక్షా 73వేల 406 మంది, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో లక్షా 23వేల 985 మంది, నల్గొండ ఉమ్మడి జిల్లాలో లక్షా 66వేల 448 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఖమ్మం నగరంలో 57 పోలింగ్ కేంద్రాలున్నాయి. బ్యాలెట్ పద్ధతిలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రారంభం అయ్యింది. పోలింగ్ కోసం 129 బ్యాలెట్ బాక్సులను అధికారులు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్‌తో పోలింగ్ పక్రియ నిర్వహిస్తున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు నల్గొండలోని స్ట్రాంగ్ రూంకు తరలింపునకు అధికారులు ఏర్పాట్లు చేసారు. 12 జిల్లాల్లో ఈ పోలింగ్ కొనసాగుతోంది. బ్యాలెట్ ద్వారా పట్టభద్రుల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. మొత్తం ఓటర్లు 4,63,839, 605 కాగా.. పోలింగ్ కేంద్రాలు, 807 బ్యాలెట్ బాక్సులున్నాయి. పురుష ఓటర్లు...2 లక్షల 88 వేల 189 మంది, మహిళలు లక్ష 75 వేల 645 మంది, ఇతరులు ఐదుగురు ఉన్నారు.

'ఖమ్మం - నల్లగొండ - వరంగల్' పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోలైన ఓట్లను జూన్ 5న లెక్కించనున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దాంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. బరిలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాకేశ్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి పోటీపడుతున్నారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని 457 నెంబర్ పోలింగ్ బూత్‌లో ఆయన తొలి ఓటు వేశారు. ఈ పోలింగ్ బూత్ పరిధిలో మొత్తం 673 మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ ప్రారంభానికి ముందే బూత్‌కు వచ్చిన జగదీశ్ రెడ్డి తొలి ఓటు వేశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో పోలైన ఓట్లను లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మరుసటి రోజైన జూన్ 5న లెక్కించనున్నారు.

## తీరం దాటిన రెమాల్ తుపాను

**మొదటిపేజీ తరువాయి..**

నుంచి సుమారు లక్షమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుపాను కారణంగా బంగ్లాదేశ్ లో ఇద్దరు మరణించారు. తీర ప్రాంతాల్లో భారీగా వరదలు సంభవించే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి కోల్ కతాలో విమాన సర్వీసులను నిలిపివేశారు అధికారులు. అలాగే తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలకు వచ్చే, వెళ్లే రైళ్లను తాత్కాలికంగా రద్దు చేశారు. సహాయక చర్యల కోసం 16 బెటాలియన్లు, విపత్తు నిర్వహణ దళాలు సిద్ధంగా ఉన్నాయి. తుపాను కారణంగా నేలకూలిన చెట్లను తొలగించి, కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసే పనుల్లో విపత్తు నిర్వహణ బృందాలు నిమగ్నమయ్యాయి. తుపాను తీరం దాటి అల్పపీడనంగా బలహీన పడినా.. భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ స్పష్టం చేసింది. ప్రజలు ఇళ్లలోనే ఉండి.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఈశాన్య రాష్ట్రాల్లో రేపటి వరకూ విస్తారంగా వర్షాలు కురుస్తారని తెలిపింది. మరోవైపు పశ్చిమ గాలుల ప్రభావంతో ఏపీ, యానాంలలో ఉక్కపోత మరింత పెరుగుతుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. అలాగే సాధారణం కంటే 2-4 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతాయని, ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమల్లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించారు. ఈ నెల చివరినాటికి నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని చెప్పారు. మహానగరంలో గరిష్టంగా గంటకు 74 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచగా, నగరం యొక్క ఉత్తర శివార్లలోని డమ్ డమ్ గరిష్టంగా 91 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచినట్లు వాతావరణ కార్యాలయం తెలిపింది. కోల్‌కతాలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో ఉండి, బాధిత నివాసితుల కష్టాలను మరింత పెంచాయి. దక్షిణ కోల్‌కతాలోని బల్లీగంజ్, పార్క్ సర్కస్, ధాకురియా మరియు అలీపూర్, పశ్చిమాన బెహలా మరియు ఉత్తరాన కాలేజ్ స్ట్రీట్, థాంథానియా కాళీ బార్, CR అవెన్యూ మరియు సింథిలోని ముఖ్యమైన పాకెట్‌లలోని వీధులు నీటిలో మునిగిపోయాయి. మరోవైపు.. సదరన్ అవెన్యూ, లేక్ ప్లేస్, చెట్లా, డిఎల్ ఖాన్ రోడ్, డఫెరిన్ రోడ్, బల్లిగంజ్ రోడ్, న్యూ అలీపూర్, బెహలా, జాదవ్‌పూర్, గోల్‌పార్క్, హతిబాగన్, జగత్ ముఖర్జీ పార్క్, కాలేజ్ స్ట్రీట్ పక్కనే ఉన్న అనేక ప్రాంతాల్లో చెట్లు నేలకూలినట్లు నివేదికలు సూచించాయి. సమీపంలోని సాల్ట్ లేక్, రాజర్‌హాట్ ప్రాంతాల్లో మరో 75 చెట్లు నేలకూలాయి. తుఫాను కారణంగా దిఘా, కాక్‌ద్వీప్ మరియు జయనగర్ వంటి ప్రాంతాల్లో బలమైన గాలులతో వర్షం కురిసింది. ఇది సోమవారం ఉదయం తీవ్రమైంది. దక్షిణ బెంగాల్‌లోని ఇతర ప్రాంతా లలో హల్దియా (110 మిమీ), తమ్‌లుక్ (70 మిమీ) మరియు నింపిత్ (70 మిమీ) భారీ వర్షపాతం నమోదైంది. ఉత్తర మరియు దక్షిణ 24 పరగణాలు, పుర్బా మేదినీపూర్ జిల్లాలు విస్తృతంగా నష్టపోయినట్లు నివేదికలు పేర్కొన్నాయి. కోల్‌కతా, నదియా, ముర్షిదాబాద్‌తో సహా దక్షిణాది జిల్లాల్లో మంగళవారం ఉదయం వరకు బలమైన ఉపరితలగాలులతో పాటు ఒకటి లేదా రెండు స్పెల్స్‌తో తీవ్రమైన వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేశారు.

## ఎన్నికల కౌటింగ్‌కు పక్కాగా ఏర్పాట్లు

**మొదటిపేజీ తరువాయి..**

నితీశ్ కుమార్ వ్యాస్ అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులతో ప్రత్యేకంగా సమీక్షించారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యేవరకూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగా ల్, బీహార్ రాష్ట్రాల సీఈవోలు తమ రాష్ట్రా ల్లో తీసుకున్న చర్యలను వివరించారు. కౌం టింగ్‌కు సిద్ధంగా ఉన్నామని తెలంగాణ సీఈ వో వికాస్‌రాజ్ ఈ సందర్భంగా తెలిపారు. కౌంటింగ్ అధికారులకు మొదటి రౌండ్ శిక్షణ మంగళవారం పూర్తవుతుందని వెల్లడించారు. ఈసీఐ ద్వారా 47 మంది పరిశీలకులను రాష్ట్రానికి పంపిస్తున్నట్లు డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ వ్యాస్ తెలియజేశారు.సమావేశంలో అదనపు సీఈవో డీఎస్ లోకేశ్‌కుమార్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈవోలు పాల్గొన్నారు.

## వారంలో చెన్నై ఎయిర్‌పోర్టును పేల్చేస్తాం..

**మొదటిపేజీ తరువాయి..**

ఈ మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. దీంతో విమాన సిబ్బంది అలర్ట్ అయ్యారు. పోలీసులు, డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగాయి. అంతేకాదు ప్రతీ ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులపై ఓ కన్నేశారు. సీసీ కెమెరాల ద్వారా పదేపదే ఎయిర్‌పోర్టు వచ్చేవాళ్లపై నిఘా పెట్టారు. నకిలీ వెబ్‌సైట్ల నుంచి ఈ- మెయిల్ పంపించినట్లు సమాచారం. దీని వెనుక డ్రగ్స్ ముఠా ఉంటుందని అనుమానిస్తున్నారు అధికారులు. రెండు రోజులుగా విమానాశ్రయం మొత్తాన్ని గాలిస్తున్నారు పోలీసులు. ఇటీవలకాలంలో చెన్నై ఎయిర్‌పోర్టులో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుబడు తోంది. విదేశాల నుంచి భారీగా రావడంతో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ బెదిరింపుల వెనుక డ్రగ్స్ ముఠాల ప్రమేయం ఉండవచ్చని భావిస్తు న్నారు. అయినా అధికారులు వాళ్ల పనిలో వాళ్లు నిమగ్నమయ్యారు. ఈ మధ్య కాలంలో ఢిల్లీలో కూడా ఇలాంటి హడావుడి మొదలైంది. సరిగ్గా వారం కిందట ఢిల్లీ నార్త్ బ్లాక్‌లో ఉన్న హోంమంత్రి కార్యాలయానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. అధికారులు డాగ్ స్క్వాడ్, డిస్పోజల్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపి ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. అంతేకాదు ఢిల్లీలోని ముఖ్యమైన స్కూల్స్, ఆసుపత్రులకు ఆ తరహా బెదిరింపులు వచ్చాయి. ఎవరు, ఎక్కడ నుంచి పంపిస్తున్నారనేది మాత్రం తెలియరాలేదు.

## బెయిల్ వారం రోజులు పొడిగించండి

**మొదటిపేజీ తరువాయి..**

అందుకే తాను పీఈటీ-సీటీ స్కాన్ సహా పలు పరీక్షలు చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో టెస్టులు చేయించుకోవడానికి మరో 7 రోజులు గడువు కావాలని సుప్రీంకోర్టును కోరారు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్నారు. సుప్రీంకోర్టు జూన్ 1 వరకు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న కేజ్రీవాల్ లొంగిపోవాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం మాత్రమే అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను మార్చి 21న ఈడీ(ఇఅ) అరెస్టు చేసింది. అప్పటి నుంచి ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. దాదాపు 51 రోజుల తర్వాత అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచి బయటకు వచ్చారు. సుప్రీంకోర్టు అయనకు 21 రోజులు మాత్రమే రిలీఫ్ ఇచ్చింది. సుప్రీంకోర్టులో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ ప్రభుత్వం 2021-22కి సంబంధించిన లిక్కర్ పాలసీని రూపొందించి అమలు చేయ డంలో అవినీతి, మనీలాండరింగ్ జరిగిందని ఈ కేసులో ఆరోపణ లున్నాయి.

## జ్వరంగా ఉంది.. విచారణకు రాలేను!

**మొదటిపేజీ తరువాయి..**

సమయం కావాలని హేమ కోరినట్టుగా తెలుస్తోంది. తాను వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నానని బెంగుళూరు సీసీబీకి హేమ లేఖ రాసింది. హేమ లేఖను సీసీబీ పరిగణలోకి తీసుకుంది. హేమకు మరో నోటీస్ ఇచ్చేందుకు బెంగుళూరు పోలీసులు సిద్ధమయ్యారు.బెంగుళూరు రేవ్ పార్టీ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఈ రేవ్ పార్టీలో డ్రగ్స్ తీసుకున్న 8 మందికి సీసీబీ నోటీసులు జారీ చేసింది. వారంతా బెంగళూరు సీసీబీ ఎదుట హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. నోటీసులు అందుకున్న వారిలో నటి హేమ కూడా ఉంది. ఈ రేవ్ పార్టీలో పాల్గొన్న తెలుగు వారందరికీ పాజిటివ్ అని తేలింది. వీరిలో నటి హేమతో పాటు ఆషీరాయ్, పార్టీ నిర్వహించిన వాసుతో పాటు పలువురు ఉన్నారు. అయితే హేమ మాత్రం తాను రేవ్ పార్టీలో లేనంటూ బుకాయించింది. హైదరాబాద్‌లోని ఓ ఫామ్ హౌస్‌లో ఉన్నానంటూ వీడియో రిలీజ్ చేసింది. కట్ చేస్తే బెంగుళూరు పోలీసులు హేమ ఫోటోను రిలీజ్ చేశారు. అంతే సీన్ మాత్రం రివర్స్. హేమ ఈ పార్టీకి తన పేరుతో కాకుండా కృష్ణవేణి అనే పేరుతో హాజరైంది. పోలీసు రికార్డుల్లోనూ హేమ పేరు కృష్ణవేణిగా నమోదు చేయడం జరిగింది.

## మారనున్న రాష్ట్ర అధికారిక చిహ్నం

**మొదటిపేజీ తరువాయి..**


తెలంగాణ తల్లి విగ్రహం నమూనాను కూడా మార్చాలని సిఎం రేవంత్ నిర్ణయించారు. అలాగే రాష్ట్రగీతంగా అందెశ్రీ రాసిన జయజయహేకు పచ్చజెండా ఊపారు. అలాగే రాష్ట్ర చిహ్నం కూడా తెలంగాణ కు అద్దంపట్టేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో దానిని మార్చాలని నిర్ణయించారు. అయితే రాష్ట్ర అధికారిక చిహ్నంను మార్చొద్దని పలువురు రాజకీయ నాయకులు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ కోడ్ టీఎస్ స్థానంలో టీజీ తీసుకొచ్చారు. టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్‌ను టీఎస్ బదులుగా టీజీగా ఉపయోగిస్తున్నారు. లెటర్ హెడ్స్ రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్‌లైన్ జీవోలు ఇతర అధికారిక వెబ్ సైట్లు ఆన్‌లైన్ జీవోల్లో టీజీగా మార్చారు. ఈ క్రమంలో త్వరలోనే అంటే జూన్ రెండు నాటికి రాష్ట్ర చిహ్నం అధికారికంగా ఖరారు అయ్యే అవకాశం ఉంది.

## తెలంగాణపై తుఫాన్ ప్రభావం!!

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణలో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. మధ్య బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. వాయుగుండంగా మారి తీవ్ర తుఫాన్ గా మారింది.. నిన్న సాగర్ ఐలాండ్ వద్ద తుఫాన్ తీరం దాటింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, మెదక్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, సూర్యాపేట్, నల్గొండ, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, భద్రాది కొత్తగూడెం జిల్లాలకు నేడు వర్ష కురిసే అవకాశం ఉంది. 40-50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రేపు.. ఎల్లుండి రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉంటే.. ఆదివారం తెలంగాణలో రెమాల్ తుఫాన్ బీభత్సం సృష్టించింది. హైదరా బాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో బలమైన గాలులు వీచాయి. దీంతో పలుచోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. భారీ వృక్షాలు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మద్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, నాగర్ కర్నూల్, నిజామాబాద్, ఆదిలాబాద్, కలిపి నల్గొండ, సిద్దిపేట, వికారాబాద్ తదితర జిల్లాల్లో గాలివాన కురిసింది. వేర్వేరు ఘటనల్లో మొత్తం 14 మంది చనిపోయారు. దీంతో మృతుల కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. వర్షాలు, ఈదురుగాలులకు రాష్ట్రంలో 14 మంది మృతి చెందారు. నాగర్ కర్నూలు జిల్లాలో 8 మంది మృతి చెందగా.. శామీర్ పేటలో చెట్టు విరిగిపడి ఇద్దరు మృతి చెందారు. మియాపూర్‌లో గోడ కూలి మూడేళ్ల బాలుడు, సిద్ధిపేట జిల్లా క్షీరసాగరలో ఇద్దరు మృతి చెందారు.

# నేడు విద్యుత్తు లేని ప్రాంతాలు



**రాజేంద్రనగర్, మే 27(నమస్తే ఉదయం):** గగన్ పహాడ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్ తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని లక్ష్మిగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో ప్రాంతాలైన లక్ష్మి గూడ రాజీవ్ గృహకల్ప వాంబే కాలనీ బృందావన్ కాలనీ హౌసింగ్ బోర్డ్ మహావీర్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పద్మశాలిపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో పద్మశాలి పురం మధువన్ కాలనీ ఆప్కో కాలనీ సాయి కాలనీ టిఎన్జిఎస్ కాలనీ ప్రాంతాలలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి మూడు గంటల వరకు దుర్గా నగర్ విద్యుత్ పీటర్ పరిధిలోని ప్రాంతాలైన దుర్గా నగర్ దుర్గా కన్వెన్షన్ శాంతినగర్ గణేష్ నగర్ స్వప్న థియేటర్ ప్రాంతాలలో మూడున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### మైలార్ దేవ్పల్లి సబ్స్టేషన్ పరిధిలో...

మైలార్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని రెహమత్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12:30 వరకు, క్రిస్టల్ టౌన్ వాది ఈ ఫర్హాన్, సుభాన్ హిల్స్, ఆశమాబాద్, దస్తగిరి నగర్ జహంగీరాబాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు జహంగీరాబాద్ న్యూరికాలని ,మిల్లత్ నగర్, తులసి గార్డెన్ ఎండిపల్లి పారిశ్రామికవాడ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు శుభాన్ కాలనీ ఫేస్ 1, 2, వీకర్ సెక్షన్ కాలనీ మిలాన్ కాలనీ వాది హీ ఫర్హాన్ కాలనీ, అబ్దుల్లా కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు హరిజన బస్తీ , సెవెన్ టెంపుల్స్,పటేల్ నగర్, రెహ్మత్ నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### ఇబ్రహీం బాగ్లో...

ఇబ్రహీం భాగ్ విద్యుత్ సబ్స్టేషన్ మణికొండ విద్యుత్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం నుండి 1 గంట వరకు కెపిఆర్ కాలనీ, పోచమ్మ కాలనీ, మణికొండ గార్డెన్, శివాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల వరకు సుందర్ గార్డెన్, శివాజీ నగర్, మణికొండ గార్డెన్, మనికొండ క్వార్టర్, ఎంప్లాయిస్ కాలనీ, నాగేశ్వరరావు వెంచర్, బి ఆర్ సి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బిఆర్సి, వినాయక నగర్ ఫేస్ వన్, నార్సింగి విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు గ్రీన్ స్పేస్, బెల్ట్ ప్రాంతా లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

### హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో...

అజీజ్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు అజీజ్ నగర్ ప్రధాన రహదారి, ఉమాపతి ఫామ్ హౌస్, హెర్బల్ గార్డెన్, రామ్ చరణ్ ఫామ్ హౌస్ ప్రాంతాలలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి 2:30 వరకు జన్వారం డబుల్ బెడ్ రూమ్ హౌసెస్, లేబర్ క్వార్టర్స్, అన్వర్ హౌస్, రత్నకుమార్ వెంచర్, అప్ప టోల్గేట్, అప్ప విద్యుత్ ఫ్రీడమ్ పరిధిలో మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలీస్ అకాడమీ, క్వార్టర్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరేముంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పి.శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### శంషాబాద్లో...

శంషాబాద్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు పాత పోలీస్స్టేషన్ పరిధి, ఎమ్మార్వో ఆఫీస్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు చెట్ల కొమ్మలను తొలగించడానికి 11 గంటల నుండి 1:00 వరకు ఓల్డ్ పోలీస్ స్టేషన్ ,ఏకే టౌన్ షిప్, వెల్లంకి నగర్, అహమ్మద్ నగర్, మార్తా, అక్బర్ కాలనీ, బృందావన్ కాలనీ, సిద్ధప్ప రోడ్డు, పోచమ్మ గడ్డ, సంజయ్ వాడ, రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎమ్మార్వో ఆఫీస్ మహావీర్ బిల్డర్, ఇంచ్ బై ఇంచ్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శంషాబాద్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు.

### నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలో...

నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలోని మంచి రేవుల విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి ఒకటిన్నర వరకు డంపు యార్డ్, స్టాన్జా లివింగ్, ఎన్సిసి సర్కిల్, కృష్ణ గోశాల విద్యుత్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12:30 వరకు కృష్ణ గో సేవ, ఎన్సిసి అర్బన్, సెవెన్ హిల్స్ రోడ్, అలేఖ్య హోమ్స్, ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్, వీరభద్ర విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రే హ్యాండ్స్, రేవరేడ్జ్ విలేజ్, ఈఐపీఎల్, హాల్ మార్క్ రివర్ సైడ్, కీర్తి విల్లాస్, వేణుగోపాల స్వామి టెంపుల్, శ్రీనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని నార్సింగి విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సందీప్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

### షాపూర్ సెక్షన్ పరిధిలో...

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని గండిగూడ ఏజీఎల్ విద్యుత్ పీటర్ పరిధిలో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, షాపూర్ ఇండస్ట్రియల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు చెట్ల కొమ్మలను తొలగించడానికి గండిగూడ, షాపూర్, గాంధీజీనియా గూడ, గండి గూడ, ఆటోనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.



## జిహెచ్ఎంసి సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

**ఏఐటియుసి మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి రామ్కి కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి**

**సమాన కాలానికి సమాన వేతనం ఇవ్వాలి**

**హైదరాబాద్, మే 27(నమస్తే ఉదయం):** జీహెచ్ఎంసీ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఏఐటియుసి మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.
సోమవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఐ ఎన్ టి యు సి, ఏ ఐ టి యు సి, టీజేఎస్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర నాయకులు ఆదిల్ షరీఫ్ అధ్యక్షత నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీను, ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ రంగం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... జిహెచ్ఎంసి పరిధిలో బస్తి లలో పిన్ పాయింట్ల దగ్గర చెత్త లారీలను ఇప్పటికే రామ్ కి రాంకి సంస్థ కు అప్పజెప్పడం జరిగిందని దీంతో కార్మికుల్లో ఉద్యోగ భద్రత కొరబడిందన్నారు. జిహెచ్ఎంసి అధికారులు ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో అధికారులు అతి ఉత్సాహంతో రాంకి సంస్థ కు కోట్ల రూపాయల కాంట్రాక్టు అప్పజెప్పడం జరిగింద న్నారు. చెత్త సేకరించే లారీల మీద విధులు నిర్వహించే డ్రైవర్లని కార్మికులని ఇప్పటికే 814 మందిని పార్కులలో చెరువులలో విధులు నిర్వహించాలని కార్మికులను పంపడం జరిగింది. మరో 168 చెత్త సేకరణ చేసే లారీలు ఉన్నాయి .చెత్త సేకరణ చేసే వేకిళ్ళ మీద మరో 1200 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాంకి సంస్థ కు ఇచ్చినటువంటి కాంట్రాక్టు రద్దు చేయాలని యధావిధిగా జిహెచ్ఎంసి సంస్థ నుండే చెత్త సేకరణ చేపట్టా లని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి



సంస్థలో అన్ని విభాగంలో పనిచేసే కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని పర్మినెంట్ చేయాలని కోరారు.

కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు . ఎన్నికల కోడ్ తర్వాత కార్మికులతో జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు చర్లపల్లి రాములు, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.




## మెరుగైన పౌరసేవలకే నూతన భవనం..

**నూతన మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్ మద్దెల లతాప్రేమ్గౌడ్**

**రాజేంద్రనగర్,మే 27(నమస్తే ఉదయం):** నగర ప్రజలకు మెరుగైన పౌరసేవలను అందించేందుకు అత్యాధునిక వసతులతో మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, త్వర లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్? మద్దెల లతాప్రేమ్గౌడ్ తెలిపారు. ముగింపు దశకు వచ్చిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ భవన నిర్మాణ పనులను సోమవారం మేయర్? మద్దెల లతాప్రేమ్గౌడ్ పరిశీలించారు.

సంబంధిత గుత్తేదారును భవన నిర్మాణ పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక మౌలిక సదుపాయాల కల్పన దిశగా నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మేయర్

మద్దెల లతాప్రేమ్గౌడ్ మాట్లాడుతూ...తుది దశకు చేరుకున్న భవన నిర్మాణ పనులు ఏమైనా ఉంటే త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.

ప్రజలకు మరింత మెరుగైన పౌర సేవలు అందించేందుకు అత్యధిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశించిన పనులు,అసంపూర్తి మిగిలిపోయిన పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు మేయర్ దిశనిర్దేశం చేశారు. భవనంలోని వివిధ కార్యాలయ విభాగాలు, ప్రజల వెయిటింగ్ హాల్, పార్కింగ్, గ్రీనరీ,టౌన్ ప్లానింగ్,శానిటేషన్,ప్రహరీ,తాగునీటి వసతి తదితర పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడవద్దని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు నిఖిల సంగారెడ్డి,అనిత,ప్రశాంత్, రవీందర్ రెడ్డి,అస్లాం,రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**రాజేంద్రనగర్, మే27(నమస్తే ఉదయం) :** తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, గండిపేట్ మండలం బండ్లగూడకు చెందిన బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు సోమవారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నివాసానికి చేరుకొని ఆయనచేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాలతో సన్మానం చేసి పుష్ప గుచ్చాలను అందజేశారు. బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలతో ఎదిగిన వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షునిగా, బండ్లగూడ గ్రామ సర్పంచ్గా, రాజేంద్రనగర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్గా ఆయన సేవలందించారన్నారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయారన్నారు. ప్రస్తుతం ఆయన తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్కు చైర్మన్గా ఉన్నారని గుర్తు చేసుకున్నారు.





బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆయనను సన్మానిస్తున్న అభిమానులు

జ్ఞానేశ్వర్ ముదిరాజ్కు భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ఇచ్చి ఉన్నత స్థానంలో నిలబెట్టాలని ప్రార్థనలు చేశారు.

## పెద్ద తాళ్లకుంట ఎఫ్టీఎల్, బఫర్జోన్లకు హద్దులు ఏర్పాటు చేయాలి

**రాజేంద్రనగర్, మే27(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ మండలం హైదర్ గూడ శివానగర్, ఉప్పర్ పల్లిల మధ్యలో ఉన్న పెద్ద తాళ్లకుంట ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లకు హద్దులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో పెద్ద తాళ్లకుంటను సుందరీకరిస్తామంటే బండ్ వేయడానికి, చెరువులోకి మురుగు నీరు రాకుండా పార్కుగా అభివృద్ధి చేయడంతో ఎఫ్టీఎల్, బఫర్ జోన్ కోసం ఆలోచించలేదన్నారు. అయితే తిరిగి పెద్ద తాళ్లకుంటలోకి మురుగు నీటిని వదులుతున్నారని, అలాంటప్పుడు చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ లను గుర్తించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. బఫర్ జోన్ పరిధిలోకి వచ్చిన అక్రమ నిర్మాణాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.







## వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ వెంకటరమణ

**కొత్తకోట, మే 27(నమస్తే ఉదయం):** వనపర్తి జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కొత్తకోట వాస్తవ్యులు రైతు ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని విశ్వనాథ వెంకటరమణ ఎన్నికయ్యారు. వెంకటరమణ ఎన్నికైన సందర్భంగా ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ రైస్ మిల్ యజమానులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్, మాజీ సి డి సి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి , పిఏసిఎస్ మాజీ చైర్మన్ మూల మల్ల చంద్ర శేఖర్ రెడ్డి, రైతులు ముమ్మాలపల్లి గోపాల్, కురుమూర్తి ,పెబ్బేరు రాజు, రాములు, కనిమెట్ట రామచంద్ర యాదవ్, ప్రభాకర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి ,దూత మన్నెంకొండ, సీఎం మన్నెంకొండ, శివా చారి, బోయ అంజి, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి లింగేశ్వర్. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాబురెడ్డి. రెండో వార్డ్ కౌన్సిలర్ రాములు యాదవ్,8 వార్డ్ కౌన్సిలర్ నాగన్న, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బాలయ్య నాయుడు పాల్గొన్నారు.

## లోకకళ్యాణార్థం తీర్థయాత్రలలో ప్రణవభక్త సమాజం ప్రతినిధులు

**రాజేంద్ర నగర్, మే27(నమస్తే ఉదయం):** లోక కళ్యాణార్థం, అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడ ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక పర్యటన మొదలైంది. కర్ణాటకలోని హంపి, కుక్కి సుబ్రహ్మణ్యం, ధర్మస్థలి మంజునాథ ఆలయం, మురుడేశ్వర్, గోకర్ణ, ముకాంబిక ప్రాంతాలను రణభక్త సమాజం సభ్యులు, సంఘ సేవకులు, పుర ప్రముఖులు పూజా కార్యక్రమంలో పాల్గొని ఈసారి తెలంగాణలో, దక్షిణ భారతంలో వానలు బాగా కురిసి పంటలు పండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు , వివిధ పార్టీల నాయకులు , సామాజిక కార్యకర్తలు కోలన్ సుభాష్ రెడ్డి, కొండమీద హరినాథ్, ఎం. కొమురయ్య, జైనాథ్ రెడ్డి, ఎస్ విజయ్ కుమార్, కొంగళ్ల బుచ్చన్న, మ్యాడం మధుసూదన్, సిరిపాల్ , కమలేకేర్ రాజు, ఎం. మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తీర్థ యాత్రాలకు వెళ్లిన హైదర్ గూడ ప్రణవభక్త సమాజం సభ్యులు

# జూన్ 7 నుంచి స్ట్రీమింగ్‌కి ఇండియన్ ఐడల్ సీజన్ 3

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు, ప్రేమికుల నుంచి ప్రశంసలు పొందిన సింగింగ్ రియాలిటీ షో 'ఆహా తెలుగు ఇండియన్ ఐడల్'. ఇప్పటికే రెండు సీజన్స్‌తో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన ఈ రియాలిటీ షో మూడో సీజన్‌తో మన ముందుకు రానుంది. జూన్ 7 నుంచి ఇండియన్ ఐడల్ సీజన్ 3 ఆహాలో ప్రేక్షకులను అలరించనుంది. ఇండియన్ ఐడల్ సీజన్ 3 గ్రాండ్ లాంచ్ ఈవెంట్ బుధవారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో... హోస్ట్ శ్రీరామ్ చంద్ర మాట్లాడుతూ "ఇండియన్ ఐడల్ 3 సీజన్‌లో మళ్లీ రావటం చాలా చాలా సంతోషంగా ఉంది. 2010 నుంచి ఇప్పటి దాకా ఈ ప్రోగ్రామ్‌తో చాలా ఎమోషన్స్ ఎటాచ్ అయ్యిన్నాయి. ఈ సీజన్‌కు సంబంధించిన ఆడిషన్స్ జరిగినప్పుడు చాలా మంది కేవలం సింగర్స్ మాత్రమే కాదు.. చాలా మంది సంగీత కళకారులు ఇందులో పార్టిసిపేట్ చేశారు. ఇండియన్ ఐడల్ సీజన్ 3 గొప్ప టాలెంట్‌ను తీసుకురాబోతున్నారు. తొలి రెండు సీజన్స్‌ను మించిన టాలెంటెడ్ పర్సన్స్ వచ్చారు. మూడు నాలుగు నెలల పాటు ఈ మ్యూజికల్ జర్నీ కొనసాగనుంది. ఆహా నాకు కుటుంబంలాంటిది. మంచి అనుబంధం ఉంది. ఇండియన్ ఐడల్ జర్నీతో పాటు నటుడిగానూ ఆహాలో ప్రేక్షకులను పలకరించాను. ఇలాంటి గొప్ప మాధ్యమంలో ఇంకా కొత్త టాలెంట్ పరిచయం అవుతుంది. అందరికీ ఆల్ ది బెస్ట్" అన్నారు. సింగర్ గీతా మాధురి మాట్లాడుతూ "ఆహా తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 2 చేసిన తర్వాత సీజన్ 3కి కాల్ వస్తుందని నేను అనుకోలేదు. అయితే నాకు ఆహా నుంచి కాల్ వచ్చింది. సీజన్ 3కి చక్కగా ఆడిషన్స్ ముగిశాయి. మంచి కంటెస్టెంట్స్ వచ్చారు.



# నాలోని కొత్తకోణాన్ని ఆవిష్కరించిన చిత్రం లవ్, మౌళి

సూపర్ టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ సరికొత్త అవతార్‌లో నవదీప్‌గా 2.Oగా కనిపించబోతున్న చిత్రం లవ్,మౌళి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్‌లో అందరిలోనూ సినిమా చూడాలనే ఆసక్తిని పెంచాయి. ఈ విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. ఈ చిత్రాన్ని నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ తో కలిసి నిర్మాణ పనులు టాలీవుడ్ టాలెంటెడ్ టెక్నిషియన్స్ కి అడ్డాగా మారిన సి స్పేస్ భాధ్యతలు తీసుకుంది. ఇటీవల సింగిల్ కట్ లేకుండా సెన్సారును పూర్తిచేసుకున్న ఈ చిత్రానికి సెన్సారు వారు 'ఏ' సర్టిఫికెట్‌ను అందజేశారు. కాగా నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 7న విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఆడియన్స్‌కు థియేటర్‌కు ఎందుకు రావాలో అన్న ప్రశ్నకు ఈ చిత్రంలో సమాధానం దొరుకుతుంది. చిరపుంజి, మేఘాలయాలోని అందరమైన ప్రదేశాల్లో షూట్ చేసిన చిత్రమిది. ఈ కథ విన్నప్పుడు అక్కడే చేయాలని అనిపించింది. ఎన్నో వ్యయ ప్రయసాలతో చిత్రీకరణ చేశాం. ఈసినిమా ప్రొడక్షన్ ఎలా జరిగింది అనే దాని మీద ఓ సినిమా తీయ్యెచ్చు. మంచి బ్యూటిఫుల్ సినిమా తీశామనే నమ్మకం కలిగింది. ఇక సినిమా ఫలితం ఆడియన్స్ చేతిలో వుంది కథ వినగానే నచ్చిన సినిమా ఇది. నా పర్సనల్ లైఫ్‌లో నా ప్రేమకథలు, నా లవ్‌స్టోరీల్లో వున్న పాయింట్‌ను టచ్ చేశాం. ఈ కథ, ఈ పాయింట్ కనెక్ట అయితే వాళ్ల పర్సనల్ లైఫ్‌లో ఎలాంటి మార్పులు వస్తాయో చూడాలని వుంది. ఈ 20 ఏళ్ల కెరీర్ తరువాత నాలో వున్న కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తూ చేసిన సినిమా ఇది. దర్శకుడు అవనీంద్ర మాట్లాడుతూ ఇందులో నేటి యువతరానికి కావాల్సిన అంశాలున్నాయి. ఈ చిత్రంలో అందరికి రిలేట్ అయ్యే అంశాలు, కనెక్ట్ అయ్యే అంశాలున్నాయి. ప్రేమలో వున్న వారి రిలేషన్స్ ఎలా వున్నాయి. నేటి యువతరం ప్రేమించి పెళ్లి చేసుకున్న బ్రేకప్‌లు అవుతున్నాయి. కాంప్రమైజ్ అయితే తప్ప రిలేషన్స్ నిలబడవా? అనే ప్రశ్నకు నాకు దొరికిన పరిష్కారాన్ని కూడా ఈ చిత్రంలో చూపెడుతున్నాం అన్నారు.






## "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి"
# ట్రైలర్ విడుదల

కథలు, పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ సినిమా సినిమాకి తన స్థాయిని పెంచుకుంటూ వెళ్తున్న మాస్ కా దాస్ విశ్వక్ సేన్.. "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. నేహా శెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో ప్రముఖ నటి అంజలి కీలక పాత్రలో కనువిందు చేయనున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు నిర్మాతలు.

"గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" సినిమా ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం మే 25 తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని దేవి 70 ఎంఎం థియేటర్‌లో జరిగింది. అభిమానుల కేరింతల నడుమ చిత్ర బృందం ట్రైలర్ ను విడుదల చేసింది.

"గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ఘన విజయం సాధించడమే కాకుండా, తన కెరీర్ లో ఉత్తమ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని.. సినిమా పట్ల తనకున్న నమ్మకాన్ని అభిమానులతో పంచుకున్నారు విశ్వక్ సేన్. ఆయన మాటలను నిజం చేసేలా ట్రైలర్ అద్భుతంగా రూపొందించబడింది.

"లంకల రత్న" అనే శక్తివంతమైన పాత్రలో విశ్వక్ సేన్ కనిపిస్తున్నారు. ఆ పాత్రలో ఆయన ఒదిగిపోయిన తీరు అమోఘం. తనదైన ఆహార్యం, అభినయంతో పాత్రకు నిండుదనం తీసుకొచ్చారు. "లంకల రత్న" పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో సందేహం లేదు. సామాన్యుడి నుండి అసామాన్యుడిగా ఎదిగిన ఆ పాత్ర ప్రయాణం ఎలా ఉండబోతుందో చూపించిన తీరు.. సినిమా పట్ల ఆసక్తిని రెట్టింపు చేస్తోంది.




# హిట్ లిస్ట్ మే 31న

తమిళ డైరెక్టర్ విక్రమన్ కొడుకు విజయ్ కనిష్క హీరోగా సముద్రఖని, శరత్ కుమార్, గౌతమ్ వాసుదేవ మీనన్ ముఖ్యపాత్రలో నటించిన సినిమా హిట్ లిస్ట్. సూర్య కతిర్ కాకల్లార్, కే. కార్తికేయన్ దర్శకత్వంలో ఆర్. కె. సెల్యులాయిడ్స్ పై డైరెక్టర్ కె. ఎస్. రవికుమార్ గారు నిర్మిస్తున్న సినిమా. గతంలో ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమా పైన అంచనాలను పెంచగా. నేడు ఈ సినిమాకి సంబంధించిన టీజర్ వెర్సటైల్ హీరో సూర్య చేతుల మీదగా లాంచ్ చేశారు. యాక్షన్, సస్పెన్స్, క్రైమ్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా టీజర్ ఇటీవలే విడుదలై ఆడియన్స్ ని ఆకట్టుకుంటోంది. కాగా నేడు ఈ సినిమా సంబంధించిన ట్రైలర్ లాంచ్ మరియు ప్రీ రిలీజ్ ఈవెంట్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈవెంట్ కి ముఖ్య అతిథులుగా శ్రీ మురళీమోహన్ గారు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ గారు విచ్చేశారు. వీరితోపాటు నిర్మాత, దర్శకుడు కె. ఎస్. రవికుమార్ గారు, హీరో విజయ్ కనిష్క, దర్శకులు సూర్య కతిర్ కాకల్లార్, కే. కార్తికేయన్, తెలుగు రిలీజ్ నిర్మాతలు శ్రీనివాస్ గౌడ్ గారు మరియు బెక్కం రవీంద్ర పాల్గొన్నారు.

# 'పరాక్రమం' సినిమా టీజర్ రిలీజ్

బి ఎస్ కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా "పరాక్రమం". శృతి సమన్వి, నాగ లక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్ కుమార్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.



ఈ రోజు 'పరాక్రమం' సినిమా టీజర్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్, దర్శకులు బుచ్చిబాబు, జ్ఞానసాగర్ ద్వారక, నిర్మాత ఎస్ కేఎన్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు బండి సరోజ్ కుమార్ మాట్లాడుతూ – నేను 2004లో జూనియర్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీకి వచ్చాను. చాలా మంది డైరెక్టర్స్ కు ఆడిషన్స్ ఇచ్చాను. వారికి నా యాక్టింగ్ అర్థం కాలేదు. నువ్వేంటి మాట్లాడినట్లు డైలాగ్స్ చెబుతున్నావ్ అనేవారు. నాకు ఇక్కడ సూట్ కాదని అర్థమైంది. నా యాక్టింగ్ తెలిసిన డైరెక్టర్ నేనే కావాలి అనుకుని దర్శకుడిగా మారాను. చిన్నప్పుడు టీవీలో చిరంజీవి గారిని చూశాకే నాకు సినిమా గురించి తెలిసింది. ఆ తర్వాత ఇళయరాజా, సిరివెన్నెల సీతారామశాస్త్రి, పీసీ శ్రీరామ్, శ్రీకర్ ప్రసాద్ ఇలాంటి వాళ్లంతా నన్ను ఇన్స్ పైర్ చేశారు. వీళ్లందరినీ స్ఫూర్తిగా తీసుకుని నాలోని సహజమైన ప్రతిభను మెరుగుపర్చుకుంటూ వచ్చాను.

# "రత్నమాల"పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతుంది : నటి అంజలి

**మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ కు విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన ప్రముఖ నటి అంజలి.. చిత్ర విశేషాలను పంచుకున్నారు.**

**ట్రైలర్ చాలా బాగుంది. మీ పాత్ర మాస్ గా, కొత్తగా ఉంది?**

థాంక్యూ అండీ. ఈ పాత్ర చేయడం నాక్కూడా కొత్తగా ఉంది. ఇలాంటి పాత్ర చేయడం, ఈ తరహా సంభాషణలు నా నోటి నుంచి రావడం ఇదే మొదటిసారి. అసలు ఈ సంభాషణలు నిజంగా సినిమాలో ఉంచుతారా అనుకున్నాను. చిత్రీకరణ, డబ్బింగ్ సమయంలో కొత్త అనుభూతిని పొందాను.

**ఈ సినిమాలో మీరు రత్నమాల పాత్ర చేయడానికి అంగీకరించడానికి ప్రధాన కారణం ఏంటి?**

పాత్రను మలిచిన తీరు చాలా బాగుంటుంది. కృష్ణ చైతన్య మొదటిసారి కలిసి ఈ కథ చెప్పినప్పుడు.. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేయడానికి కారణం ఏంటని అడిగాను. ఎందుకంటే నన్ను ఎక్కువగా అందరూ పక్కింటి అమ్మాయి తరహా పాత్రలలో చూడాలి అనుకుంటారు. కానీ ఈ పాత్ర పూర్తి భిన్నంగా ఉంటుంది. అయితే చైతన్య ఏమన్నారంటే.. నాకు అద్భుతంగా నటించే నటి కావాలి, అందుకే మీ దగ్గరకు వచ్చాను, మీరు ఈ పాత్రకు న్యాయం చేయగలరు అన్నారు. ఆయన ఏ నమ్మకంతో చెప్పారో తెలియదు కానీ.. ఇంత మంచి పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉంది. ఎప్పుడూ ఒకే తరహా పాత్రలు పోషించడం నాకు నచ్చదు. ఈ పాత్రలోని వైవిధ్యమే నన్ను ఈ సినిమా చేయడానికి అంగీకరించేలా చేసింది.

**ఈ సినిమాలో విశ్వక్ సేన్ పాత్రతో మీ బంధం ఎలా ఉండబోతుంది?**

మా పాత్రల బంధం స్వీట్ గా ఉంటుంది. మా పాత్రల పేర్లు కూడా ఒకేలా ఉంటాయి. ఆయన రత్నాకర్, నేను రత్నమాల. ఇద్దరినీ రత్న అని పిలుస్తారు. నా ఆహార్యం, నేను పలికే సంభాషణలు కొత్తగా ఉంటాయి. మనసులో ఏది అనుకుంటే అది బయటకు చెప్పే పాత్ర. రత్నమాల నా సినీ కెరీర్ లో గుర్తుండిపోయే పాత్ర అవుతుంది.

**రత్నమాల పాత్ర కోసం ఎలాంటి హెూం వర్క్ చేశారు?**

ఈ తరహా పాత్రలు నిజ జీవితంలో ఎక్కడో ఒక దగ్గర తారసపడతాయి. నేను అమ్మమ్మ గారింటికి వెళ్ళినప్పుడు చూశాను. దేనిని లెక్క చేయకుండా పైకి రఫ్ గా కనిపిస్తారు.. కానీ వాళ్ళ మనసు మాత్రం చాలా మంచిది. రత్నమాల పాత్రలోకి వెళ్ళడానికి కాస్త సమయం తీసుకున్నాను. లుక్స్ పరంగా, డైలాగ్ డెలివరీ పరంగా ఈ పాత్ర కోసం ఎంతో కష్టపడ్డాను.

**విశ్వక్ సేన్, మీరు పోటీపడి నటించారా?**

నిజంగానే మా పాత్రలు పోటాపోటీగానే అనిపిస్తాయి. సినిమాలో విశ్వక్ ఎంత గట్టిగా మాట్లాడతారో.. అంతకంటే గట్టిగా నేను మాట్లాడతాను. ట్రైలర్ లో గమనిస్తే మీకు ఆ విషయం అర్థమైపోతుంది. అయితే ఈ సినిమాలో హీరో, హీరోయిన్ లేదా ఫలానా పాత్ర అని కాకుండా.. అన్ని పాత్రలు బలంగా, కథలో కీలకంగా ఉంటాయి.

**కథానాయికగా కాకుండా మీరు ఈమధ్య ఎక్కువగా కీలక పాత్రలలో నటించడానికి కారణం?**

'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'లో నాది కీలక పాత్ర కాదు. కథానాయికలలో ఒక పాత్ర. 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' అనేది నా సినిమా, నేను ప్రధాన పాత్ర పోషించిన సినిమా. అలాగే 'గేమ్ చేంజర్' చిత్రంలో కూడా నాది కీలక పాత్ర కాదు. కథానాయికలలో ఒక పాత్ర.

**రామ్ చరణ్ గారితో 'గేమ్ చేంజర్' చేయడం ఎలా ఉంది?**

రామ్ చరణ్ గురించి ఇప్పటికే చాలా సందర్భాల్లో చెప్పాను. పాత్ర కోసం నూటికి నూరు శాతం న్యాయం చేయడానికి పరితపిస్తారు. ఆయన తన పాత్ర విషయంలోనే కాకుండా.. సినిమాలోని ఇతర పాత్రధారులకు కూడా అంతే సహకారం అందిస్తారు.



# సీత పాత్రలో సాయిపల్లవి..!

బాలీవుడ్ అంతా ఎక్కడ చూసినా 'రామాయణం'గోలే. ఈ విషయం అందరికీ తెలిసిందే. ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుందా అని ఎంతో ఆశక్తిగా ప్రేక్షకులంతా కూడా ఎదురుచూస్తున్నారు. ఇక శ్రీరాముడి పాత్రలో రణబీర్ కపూర్ నటిస్తుండగా సీత పాత్రలో సాయిపల్లవి నటిస్తోంది. గత కొంత కాలంగా 'రామాయణం' షూటింగ్ మొదలైంది. షూటింగ్ సెట్స్ నుండి కొన్ని ఫోటోలు కూడా లీక్ అయ్యాయి. ఈ ఫొటోల్లో రణబీర్, సాయి పల్లవి అద్భుతంగా కనిపిస్తున్నారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ కూడా అయ్యాయి. ఈ సినిమా ఖచ్చితంగా సంచలన విజయం సాదిస్తుందని ప్రేక్షకులు అంటున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ సినిమాకు ఉహించని సమస్య ఎదురైంది.

ఒక రకంగా చెప్పాలంటే ఇది నిజంగా అభిమానులకి ఆశ్చర్యం కలిగించే వార్తే.. రామాయణం షూటింగ్ ఆగిపోయిందని తెలుస్తోంది రామాయణం మూవీ నిర్మాత కాపీరైట్ నిబంధనను ఉల్లంఘించడమే దీనికి కారణమని అంటున్నారు. 'రామాయణం' చిత్రానికి నితేష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం 'అల్లు మంతెన మీడియా వెంచర్స్ ఎల్ఎల్‌పి' సంస్థ ఈ చిత్ర బృందానికి నోటీసు పంపింది. దాని ప్రకారం ఈ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం 'రామాయణం' సినిమా నిర్మాతలు స్క్రిప్ట్‌కి సంబంధించిన కొన్ని హక్కులను కొనుగోలు చేశారు. ప్రక్రియ పూర్తి కాకపోవడంతో నోటీసు పంపారు.



'రామాయణం' చిత్రబృందానికి నోటీసు వచ్చిన తర్వాత కూడా కొన్ని రోజులు షూటింగ్ చేశారు. అయితే గత వారం నుంచి మూవీ షూటింగ్ ఆగిపోయిందని తెలుస్తోంది.

లీగల్ ఇష్యుస్ పరిష్కారమైన తర్వాతే షూటింగ్ కొనసాగించాలని మేకర్స్ నిర్ణయించుకున్నట్లు బాలీవుడ్ లో టాక్ వినిపిస్తుంది. రామాయణం సినిమాలో చాలా మంది స్టార్ ఆర్టిస్టులు నటిస్తున్నారు.

ఈ చిత్రంలో రణబీర్ కపూర్, సాయి పల్లవిలతో పాటు యష్, సన్నీడియోల్ నటిస్తున్నారు.

త్వరలోనే ఈ సినిమా అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది.

**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.